


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
21-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 252

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఫ్యూచర్ సిటీలో వెంటనే నిర్మాణాలు!



## భూ కేటాయింపులు జరిపిన వెంటనే ప్రారంభించాలి: సీఎం

- పరిశ్రమలకు ఈ నిబంధన తప్పనిసరి చేయాలి
- పరిశ్రమల శాఖ, ఫ్యూచర్ సిటీపై సీఎం సమీక్ష
- జూన్‌లో భూమి పూజకు ఏర్పాట్లు చేయాలి
- హైదరాబాద్‌కు వెలుపల జీసీసీల ఏర్పాటుకు ప్రత్యేక పాలసీ.. 1,500 ఎకరాల్లో డేటా సిటీ
- ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వెంట్లు,జర్నలిస్టులకు 500 ఎకరాలుకేటాయించాలని ఆదేశం

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఫ్యూచర్ సిటీలో పరిశ్రమలకు భూముల కేటాయింపుపై ప్రభుత్వం దృష్టి సారించింది. భూ కేటాయింపులు జరిపిన వెంటనే ఆయా పరిశ్రమలు నిర్మాణాలు ప్రారంభించాలనే నిబంధన తప్పనిసరి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

2లో



## పాకిస్థాన్, ఉగ్రవాదుల భాష

రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం

మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్‌పై రాహుల్ గాంధీ విమర్శలు

ఆయన వ్యాఖ్యలు ఉగ్రభాషను పోలి ఉందన్న బీజేపీ

2లో



## రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్లు ఇవ్వండి

ఎస్ఏఎస్‌సీఐ కింద అదనపు సాయం అందించండి

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన డిప్యూటీ సీఎం భట్టి

# ఇక బయోమెట్రిక్ అక్కర్లేదు..

## రేషన్ పంపిణీపై మంత్రి నాదెండ్ల కీలక ప్రకటన

- ఏపీలో రేషన్ పంపిణీకి డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) విధానం అమలు
- విజయవాడ, విశాఖపట్నంలలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం
- ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు సన్నబియ్యం బదులు ఫోర్టిఫైడ్ రైస్
- 2 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం కొనుగోలుకు కేంద్రం అంగీకారం
- మిలటరీ క్యాంటీన్లలో అరకు కాఫీ విక్రయానికి ఎన్‌సీసీఎఫ్ ఆమోదం

ఏపీలో రేషన్ పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం కీలకమైన మార్పులకు శ్రీకారం చుట్టనుంది. ఇప్పటివరకు ఉన్న విధానానికి భిన్నంగా, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) ద్వారా సరుకులు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయిన అనంతరం ఆయన



2లో

# నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసు: బండి సంజయ్

## కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించినట్లు వెల్లడి

- కన్న కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించిన సందర్భం ఉందా అని ప్రశ్న
- కేసీఆర్ అవినీతి సామ్రాజ్యాన్ని కూల్చింది బీజేపీయే అన్న బండి సంజయ్



నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసని, పోక్సో కేసులో తన కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించానని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. కన్న కొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలనే తాను కుమారుడిని అప్పగించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీలో ప్రతి ఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలే అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను 'మీ చివరి కోరిక ఏమిటి' అని అడిగితే చనిపోయిన



2లో

# బంధం బలోపేతం

- ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంతో సంబంధాలు ఉన్నత స్థాయికి..
- ద్వైపాక్షిక వాణిజ్యం 2029 నాటికి 20 బిలియన్ యూరోలకు
- రోమ్‌లో భారత ప్రధాని మోదీ, ఇటలీ ప్రధాని మెలోనీ భేటీ
- ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకోవాలని నిర్ణయం
- కీలక రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి అంగీకారం
- పశ్చిమాసియాలో శాంతికి చర్చలు, దౌత్య మార్గాలే శరణ్యమని వెల్లడి



## ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై అచ్చెన్నాయుడు ఆగ్రహం

అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం

అధికారుల నిర్లక్ష్యంపై కూడా విచారణ జరపాలన్న మంత్రి

ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు అందాల్సిన ఎరువులను పక్కదారి పట్టిస్తూ, ఇతర వ్యవసాయేతర పనులకు తరలించడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కృత్రిమ ఎరువుల కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలించే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అక్రమ నిల్వలపై నిఘా పెట్టేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫెర్టిలైజర్ డీలర్లు, గోదాములపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు స్పష్టమైన

2లో

# అమెరికాలో బాపట్ల యువకుడి మృతి

విహారయాత్రకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం

యువకుడి తల్లిదండ్రులకు, తమ్ముడికి తీవ్రగాయాలు



మృతుడు ఆవుల

# శ్రీశ్రీ రవిశంకర్ గొప్ప మానవతావాది

జాతి నిర్మాణంలో ఆయనది గొప్ప పాత్ర

ఆర్ట్ ఆఫ్ లివింగ్ వార్షికోత్సవంలో చంద్రబాబు

బెంగళూరు,మే20(ఆర్ఎన్ఎ): 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ ఆధ్యాత్మిక నాయకుడే కాదు.. గొప్ప మానవతావాది అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఆ సంస్థ వార్షికోత్సవ కార్యక్రమంలో



2లో

# అమెరికాలో బాపట్ల యువకుడి మృతి

బాపట్లటౌన్: అమెరికాలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాపట్ల యువకుడు మృతిచెందగా, అతని కుటుంబ సభ్యులు తీవ్రగాయాల పాలయ్యారు. వివరాలు ఇలా.. బాపట్ల పట్టణం యాదవపాలేనికి చెందిన ఆవుల పూర్ణగోపి (35) పదేళ్ల క్రితం అమెరికా వెళ్లి ఎంఎస్ పూర్తి చేసి ప్రస్తుతం మెక్సికోలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. అతని తమ్ముడు మురళి కూడా మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడే చదువుకుంటున్నాడు. తల్లిదండ్రులు ఆవుల శ్రీనివాసరావు, నళిని దంపతులు నెల క్రితం అమెరికా వెళ్లారు. అక్కడ కుటుంబ సభ్యులంతా విహార యాత్రకు వెళ్లి ఇంటికి వెళ్తుండగా కారు డ్రైవ్ చేస్తున్న ఆవుల మురళి నిద్ర వస్తుండడంతో అన్న గోపిని డ్రైవ్ చేయమని కోరాడు. దీంతో అతను కారు దిగి డ్రైవర్ సీటులో కూర్చునేందుకు యత్నిస్తుండగా వేగంగా వెనుక నుంచి వచ్చి బొలెరో వాహనం వీరిని కారును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పూర్ణగోపి అక్కడికక్కడే మృతిచెందగా, అతని తల్లిదండ్రులు శ్రీనివాసరావు, నళిని, తమ్ముడు మురళికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించారు. బొలెరోతో ఢీకొట్టిన మహిళ కూడా అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. మృతుడు పూర్ణగోపి తండ్రి శ్రీనివాసరావు ఆర్మీలో పని చేసి రిటైర్ అయ్యారు. బాపట్ల ఏరియా ఆస్పత్రిలో 108 డ్రైవర్‌గా కూడా చాలాకాలం సేవలు అందించారు.





# బంధం బలోపేతం

రోమ్: భారత్, ఇటలీ మధ్య బంధం మరింత బలపడింది. ఇరుదేశాలు తమ సంబంధాలను ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకున్నాయి. పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2029 నాటికల్లా 20 బిలియన్ యూరోలకు చేర్చాలని నిర్ణయించుకున్నాయి. రక్షణ పారిశ్రామిక రోడ్‌మ్యాప్‌ను ఖరారు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ బుధవారం రోమ్‌లో సమావేశమయ్యారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకోవాలని తీర్మానించారు. పశ్చిమాసియా సంక్షోభం, తద్వారా ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలపై మోదీ, మెలోనీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ ఉద్రిక్తతలు సాధ్యమైనంత త్వరగా చల్లారాలని ఆకాంక్షించారు. శాశ్వతమైన శాంతి సాధనకు చర్చలు, దౌత్య మార్గాలే శరణ్యమని తేల్చిచెప్పారు. హోర్ముజ్ జలసంధిని తక్షణమే తెరవాలని, స్వేచ్ఛాయుత నౌకాయానానికి వీలు కల్పించాలని ఇరువురు నేతలు విజ్ఞప్తి చేశారు.

**ఎఫ్‌టీఏను త్వరగా అమలు చేయాలి**

కొన్ని నెలల క్రితం ఖరారైన భారత్--ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) ద్వారా లభించే అవకాశాలను సది?వనియోగం చేసుకోవాలని మోదీ, మెలోనీ నిర్ణయానికి వచ్చారు. ఆ ఒప్పందాన్ని త్వరగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. జార్జియా మెలోనీతో భేటీ అనంతరం మోదీ ఒక ప్రకటన విడుదల చేశారు. భారత్, ఇటలీ సంబంధాలను ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేర్చినందుకు చాలా సంతోషిస్తున్నానని తెలిపారు. 'భారత్--ఇటలీ సంయుక్త వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక 2025--29'మన భాగస్వా మ్యానికి ఆచరణాత్మక, భవిష్యత్ దృష్టితో కూడిన ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుందన్నారు. ఉమ్మడి ప్రయత్నాల ద్వారా ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 20 బిలియన్ యూరోల లక్ష్యం వైపు వేగంగా దూసుకుపోతోందని హర్షం వ్యక్తంచేశారు. ఇండో--పసిఫిక్ ప్రాంతంలో నౌకాయాన స్వేచ్ఛ ఉండాలని మెలోనీ స్పష్టంచేశారు. ఆ ప్రాంతంలో పెరుగుతున్న చైనా ఆధిపత్యాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. భారత్--ఇటలీ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యం నుంచి ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేరడం సంతోషంగా ఉందన్నారు.

**సాంకేతికత, ఆవిష్కరణలే చోదక శక్తులు**

భారత్--ఇటలీ సంయుక్త వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక 2025--29ని సమీక్షించి, ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యానికి వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించేందుకు విదేశాంగ మంత్రుల నేతృత్వంలో ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి భారత్, ఇటలీ అంగీకరించాయి. వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పరిశోధన, నూతన ఆవిష్కరణలు, ఇంధనం, కృత్రిమ మేధ(ఏఐ), అరుదైన సాంకేతికతలు, విద్య, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాల విషయంలో సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని మోదీ, మెలోనీ నిర్ణయించారు. రెండుదేశాల భాగస్వామ్యానికి సాంకేతికత, ఆవిష్కరణలే చోదక శక్తులు అని మోదీ స్పష్టంచేశారు. ఏఐ, క్వాంటం, అంతరిక్షం, పౌర అణుశక్తి వంటి రంగాల్లో పరస్పర సహకారానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రెండు దేశాల్లోని స్టార్టప్‌లు, పరిశోధనా కేంద్రాలు, పరిశ్రమలను అనుసంధానించడానికి ఇండియా--ఇటలీ ఇన్నోవేషన్ సెంటర్‌పై పనిచేస్తున్నామని వివరించారు. రక్షణ రంగంలో ఇరు దేశాల మధ్య సన్నిహిత సహకారం పరస్పర విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. సముద్ర భద్రతా సహకారం, సమన్వయం, సమాచార మారి?పడి, ఉత్తమ పద్ధతులను పెంపొందించే లక్ష్యంతో సముద్ర భద్రతపై ఒక కార్యాచరణ ప్రారంభించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. మోదీ మంగళవారం రాత్రి ఇటలీకి చేరుకున్నారు. ప్రధాని మెలోనీ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మోదీ గౌరవార్థం ప్రత్యేక విందు ఇచ్చారు. తర్వాత రోమ్‌లోని ప్రాచీన కట్టడం కొలోజియంను ఇరువురు నేతలు కలిసి సందర్శించారు. వేర్వేరు కీలక అంశాలపై తాము అభిప్రాయాలను పంచుకున్నామని మోదీ సోషల్ మీడియాలో పోస్టుచేశారు. ఇదిలా ఉండగా, ఇటలీ అధ్యక్షుడు సెర్గియో మాలారెల్లాతో మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, కీలక ఖనిజాలు, ఏఐ, అంతరిక్షం, అణుశక్తి వంటి రంగాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించుకోవడంపై చర్చలు జరిపారు.

# పాకిస్థాన్, ఉగ్రవాదుల భాష

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ సంస్థ 'దేశద్రోహులు' అని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రజలకు సూచించడం తీవ్ర దుమారం రేపింది. ఆర్థిక సంక్షోభం వల్ల దేశ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రధాని మాత్రం ఇటలీలో చాక్లెట్లు పంచుకుంటూ బిజీగా ఉన్నారని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. పొదుపు కోసం పిలుపునిచ్చిన ప్రధానియే వాటిని పాటించడం లేదని విమర్శించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ స్పందించింది.రాహుల్ గాంధీ వాడిన భాష పాకిస్థాన్, ఆ దేశానికి మద్దతిచ్చే ఉగ్రవాదుల భాషను పోలి ఉందని బీజేపీ మండిపడింది. ఆయన వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. అక్కడి నేతలు చెప్పినట్లుగానే రాహుల్ గాంధీ మాట్లాడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రిని అవమానించడం అతడికి అలవాటుగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ భాష పాకిస్థాన్ నాయకుల్లా ఉందని కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి ప్రపంచానికి తెలుసని, రాహుల్ గాంధీ నుంచి ప్రశంసలు అవసరం లేదని విమర్శించారు. దేశంలో అశాంతిని రగుల్చాలని రాహుల్ గాంధీ కోరుకుంటున్నారని అన్నారు. కానీ మోదీ, అమిత్ షాలకు ప్రజలు అండగా ఉన్నారని అన్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ మరిచిపోకూడదని వ్యాఖ్యానించారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి అవమానమని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ అన్నారు. ప్రధానిని అనడం ద్వారా రాహుల్ గాంధీ 140 కోట్ల మంది ప్రజలను దేశద్రోహులుగా పేర్కొన్నట్లే అన్నారు. ఆయన భాష పాకిస్థాన్, ఉగ్రవాదులను పోలి ఉందని విమర్శించారు.భారత రాజ్యాంగాన్ని కూల్చివేసే పనిని కాంగ్రెస్ చేపట్టిందని సీనియర్ బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ అన్నారు. వాస్తవానికి రాహుల్ గాంధీ ఈ రోజు ఏవైతే మాట్లాడుతున్నారో, నాడు ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీకి వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. అవమానకరమైన భాషను ఉపయోగించడం కాంగ్రెస్ ముఖ్య నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రధాని మోదీని దూషించడం, ఆరెస్సెస్‌ను దూషించడం వారికి పరిపాటిగా మారిందని అనురాగ్ ఠాకూర్ మండిపడ్డారు.

# రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్లు ఇవ్వండి

న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, విద్యారంగ రూపాంతరమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కీలక భేటీ జరిపారు. రాష్ట్రంలో మౌలిక వసతుల విస్తరణ, మానవ వనరుల అభివృద్ధికి కేంద్రం నుంచి అదనపు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ ఆయన వినతిపత్రాలు సమర్పించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న మూలధన వ్యయాలు, సంక్షేమ పథకాలకు మద్దతుగా 'సాస్కీ'(ఎస్ఏఎస్‌సీఐ) పథకం కింద తెలంగాణకు అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికిగానూ ఇప్పటికే కేంద్రం రూ.4,208 కోట్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.30,000 కోట్లతో భారీ ప్రణాళికను రూపొందించిందని భట్టి పేర్కొన్నారు.

**ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయింపు ఇవ్వండి**


ఏడీబీ సహకారంతో రూ.4,049.11 కోట్లు, ఏఐఐబీ సహకారంతో రూ.4,903.44 కోట్ల వ్యయంతో చేపట్టే విద్యా ప్రాజెక్టులకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేశారు. అయితే, ఈ రుణాలను రాష్ట్ర ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం వెంట ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ప్లానింగ్ సెక్రెటరీ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

# ఇక బయోమెట్రిక్ అక్కర్లేదు..

ఈ వివరాలు వెల్లడించారు. గుజరాత్‌లోని నాలుగు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలవుతున్న ఈ విధానాన్ని, త్వరలోనే రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నంలలో కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ సీబీడీసీ విధానం ప్రకారం.. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ వ్యాలెట్ ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ డబ్బును డిజిటల్ రూపాయి రూపంలో నేరుగా లబ్ధిదారుల వ్యాలెట్‌కు జమ చేస్తుంది. లబ్ధిదారులు ఆ డిజిటల్ డబ్బుతో రేషన్ దుకాణాల్లో తమకు కావాల్సిన సరుకులు కొనుగోలు చేయవచ్చు. ఈ విధానంలో బయోమెట్రిక్ అవసరం కూడా ఉండదు. దీనివల్ల ప్రభుత్వ సబ్సిడీ ఎంత వస్తుందో లబ్ధిదారులకు, తమ మార్జిన్ ఎంత వస్తుందో డీలర్లకు స్పష్టత ఉంటుందని మంత్రి వివరించారు.రేషన్ పంపిణీతో పాటు మరికొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద ఇకపై సన్న బియ్యానికి బదులుగా నాణ్యమైన స్టీమ్డ్ రైస్ సరఫరా చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ఆమోదం తెలిపారన్నారు. అలాగే, రాష్ట్రం నుంచి 2 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం కొనుగోలు చేసేందుకు కేంద్రం అంగీకరించిందని వెల్లడించారు.ఇవేకాకుండా, వినియోగదారులకు తక్కువ ధరలకే నిత్యావసరాలు అందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి మినీమార్టులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, ఏపీకి గర్వకారణమైన అరకు కాఫీని దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మిలటరీ క్యాంటీన్లలో విక్రయించేందుకు ఎన్‌సీసీఎఫ్ (నేషనల్ సెంట్రల్ కోఆపరేటివ్ ఫెడరేషన్) అంగీకరించిందని మనోహర్ హర్షం వ్యక్తం చేశారు.

# ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై అచ్చెన్నాయుడు ఆగ్రహం

ఉత్తర్వులు జారీ చేశారు. ఎరువుల పంపిణీలో వ్యవసాయ శాఖ అధికారుల వైపు నుంచి ఏమైనా నిర్లక్ష్యం ఉందా అనే కోణంలోనూ తక్షణమే విచారణ జరపాలని ఆయన సూచించారు.రైతులకు సాగు సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఇకపై ప్రతిరోజూ జిల్లాల వారీగా ఎరువుల నిల్వలపై (స్టాక్) ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. అన్నదాతలను మోసం చేసే ఏ ఒక్క చర్యను ప్రభుత్వం ఉపేక్షించబోదని హెచ్చరించారు. ఏ డీలరైనా ఎరువులను బ్లాక్‌కు తరలించినా లేదా పక్కదారి పట్టించినా వారి లైసెన్సులను తక్షణమే రద్దు చేయడంతో పాటు, వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆజ్ఞాపించారు.



# ఫ్యూచర్ సిటీలో వెంటనే నిర్మాణాలు!

'ఫ్యూచర్ సిటీ పారిశ్రామిక వాడలో వివిధ కంపెనీలు తమ ప్రాంగణాల్లో జూన్‌లో భూమి పూజలు నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలి. ఫ్యూచర్ సిటీలో భారీగా పెట్టుబడులు రాబట్టేందుకు వీలైన అన్ని చర్యలు చేపట్టాలి. 'ఇన్వెస్ట్ తెలంగాణ'పేరుతో పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. ఆకర్షణీయమైన లోగో, వెబ్‌సైట్ రూపొందించాలి. ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను రూపొందించాలి. గ్రూప్ 1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలి. హైదరాబాద్ బయట కూడా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) ఏర్పాటు చేసేలా ప్రత్యేక పాలసీ తీసుకురావాలి. నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ హైవేల వెంట జీసీసీలు, డేటా సెంటర్లు ఏర్పాటు చేసే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి..'అని సీఎం ఆదేశించారు. బుధవారం ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో పరిశ్రమల శాఖ, ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వివిధ అంశాలపై అధికారులకు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.

**ఫ్యూచర్ సిటీలో నెట్ జీరో విధానాలు**

'భారత్ ఫ్యూచర్ సిటీ (బీఎఫ్‌సీ)లో ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో పాటు పర్యావరణహిత నెట్ జీరో విధానాలు అమలు చేయాలి. ఎక్కడా రాజీ పడొద్దు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలి. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకుని రావాలి. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసిన తర్వాతే భూ కేటాయింపులు చేయాలి. ఐటీ, ఇతర ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించాలి. "బియాండ్ క్యూర్' (కోర్ అర్బన్ రీజియన్‌కు ఆవలి) ప్రాంతాలను గుర్తించి అక్కడ ఐటీ, డేటా సెంటర్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఐటీ విస్తరణ పెద్దగా లేనిచోట్ల కూడా డేటా సెంటర్ల ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలి. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని కూడా అధ్యయనం చేయాలి. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు, సేవలు అందేలా వ్యవస్థ రూపొందించాలి. కేంద్రం ప్రకటించిన ఐదు హెల్త్ క్లస్టర్లలో ఒకటి ఫ్యూచర్ సిటీ వచ్చేలా చర్యలు తీసుకోవాలి. అవసరం అయితే ప్రధాని మోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దాం..'అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఏఐ సిటీలో పనులు వెంటనే ప్రారంభించాలి**

'ఫ్యూచర్ సిటీలో ప్రతిపాదిత ఏఐ సిటీలో పనులను వెంటనే ప్రారంభించాలి. ప్రపంచంలోనే గొప్ప ఏఐ సదుపాయాలుండేలా చూడాలి. ఇక్కడ స్థాపించే కంపెనీలన్నీ నైపుణ్యాభివృద్ధి కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో ఒప్పందాలు కుదుర్చుకునేలా చూడాలి. 1,500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలి. డేటా సిటీ నీటి అవసరాల కోసం మురుగునీటి నిర్వహణ ప్లాంట్లను (ఎస్‌టీపీలను) వినియోగించాలి. జీసీసీలు, డేటా సెంటర్ల కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్లకు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించాలి. ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించాలి. బుల్లెట్ రైల్ కోసం భూ సేకరణ వెంటనే ప్రారంభించాలి. మూడు నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు టీ ఫైబర్‌కు కనెక్ట్ కావాలి..'అని సీఎం ఆదేశించారు.

# శ్రీశ్రీరవిశంకర్ గొప్ప మానవతావాది




ఆయన మాట్లాడారు. జాతి నిర్మాణానికి తోడ్పడుతున్న శ్రీశ్రీ రవిశంకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సామరస్య సందేశం చేరవేతతో పాటు ఆధునిక భారత్‌కు ఆయన వారధి. అనేక ఖండాల్లో గురుదేవ్ దశాబ్దాలుగా సందేశాలు ఇస్తున్నారు. ఒత్తిడి రహిత జీవితం, హింస లేని సమాజం కోసం ఆయన పాటుపడ్డారు. సమాజంలో నెలకొన్న సంఘర్షణలు, అస్థిరతను పారద్రోలేందుకు కృషి చేశారు. ప్రపంచ దేశాల నుంచి మారుమూల గ్రామాల వరకు అహింస స్థాపనకు పాటుపడ్డారు. 45 ఏళ్ల క్రితం సాధారణ విజన్‌తో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఏర్పడింది. ఈ సంస్థ వార్షికోత్సవంలో పాల్గొనడం గొప్ప గౌరవం.ఇది వ్యక్తిగత, వ్యవస్థ వేడుక కాదు..మానవత్వ విలువలకు వేడుక అని కొనియాడారు. ప్రపంచంలో జరుగుతున్న యుద్దాల కారణంగా దేశం ఇబ్బందుల్లో ఉంది. ఎంత కష్టకాలమైనా ఎదుర్కొనే గొప్ప నేత మోదీ ప్రధానిగా ఉన్నారు. ఏపీని టెక్నాలజీ హబ్‌గా రూపొందిస్తున్నాను. ఎన్నో కొత్త టెక్నాలజీలకు రాష్ట్రాన్ని వేదికగా చేస్తున్నాను. టెక్నాలజీలు ఎన్ని వచ్చినా ప్రశాంతత లేకుంటే ఉపయోగం ఉండదు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఏపీకి తన సేవలు అందించాలి. అత్యుత్తమ రాష్ట్రంగా నిలిపేందుకు గురూజీ సహకారం కావాలని చంద్రబాబు అన్నారు. ఐటీ సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ వేదికపై నిలిపారని ఆయన కొనియాడారు. అమెరికా సదస్సులో చంద్రబాబు గొప్ప విషయం చెప్పారు. యువతలో అత్యుత్తమ పరివర్తన సాధించడం తన లక్ష్యమన్నారు. నేడు ఆయన తన లక్ష్యాన్ని సాధించారు. అమెరికాలో ఏపీకి చెందిన 60-70 శాతం మంది ఐటీ ఉద్యోగులు తెలుగు మాట్లాడతారు. మేరీల్యాండ్, వర్జీనియా ప్రాంతాలు మినీ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నాయని శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు.

# నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసు: బండి సంజయ్

తర్వాత బీజేపీ జెండా కప్పాలని కోరుకుంటామని అన్నారు.తనను పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందిస్తూ, కేసీఆర్ పార్టీకి లోక్ సభలో ఒక్క ఎంపీ కూడా లేరని అన్నారు. వారు ఫామ్ హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారని అన్నారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది, ఆ కుటుంబ పాలనను అంతం చేసింది తామేనని అన్నారు. అందుకే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

# ఆర్థిక పరిస్థితులు తాళలేక
# తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు డప్పు గోపాల్ మృతి

**ప్రభాత సూర్య నర్సాపూర్ మే20:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పనూరు గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు డప్పు గోపాల్ ఆర్థిక పరిస్థితులు తాళలేక బుధవారం మరణించారు. ఆయనకు బార్య సుజాత,ఇద్దరు కుమారులు క్రాంతి, కిరణ్ లు ఉన్నారు. కాగ డప్పు గోపాల్ మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తున్న తరుణంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం మొదలైంది . ఆ మలిదశ తెలంగాణ ఉద్యమం లో అలుపెరుగని పోరాటం చేసి చావో రేవో తేల్చుకుందాం అంటూ నాడు కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు.తెలంగాణ సాధనే లక్ష్యంగా పెట్టుకున్న ఆయన దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఆమరణ నిరాహార దీక్ష సైతం చేపట్టారు.దివంగత పొట్టి జనార్ధన్ రెడ్డి సారథ్యంలో నాడు హత్నూర మండలం లో ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడింది.అలాంటి ఉధృతమైన తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అలుపెరుగని పోరాటం చేశారు.నాడు కేసీఆర్ ఇచ్చిన పిలుపు కు కట్టుబడి ఎన్నో రకాల కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఉద్యమంలో భాగంగా చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ తన ఉద్యమ స్ఫూర్తిని చాటుకున్నారు.ఎంతో మంది అమర వీరుల పుణ్యమా అంటూ తెలంగాణ రాష్ట్రం



సిద్ధించింది.ఉద్యమ పార్టీగా గుర్తింపు పొందిన తెలంగాణ రాష్ట్ర సమితి కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.పది సంవత్సరాల పరిపాలనలో కేసీఆర్ ఉద్యమకారులను పట్టించుకోకపోవడంతో వారి వారి కుటుంబాలు చెల్లా చెదురై పోయాయి.ఎంతో మంది



ఉద్యమకారులను పరిశ్రమలనుండి తీసివేస్తే తినడానికి తిండి లేకుండా రోడ్డున పడిన కుటుంబాలు చాల ఉన్నాయి. ఆ తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా తెలంగాణ ఉద్యమ కారులను పట్టించుకోవడం లేదంటూ మలిదశ తెలంగాణ ఉద్యమ కారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



చండూర్ మున్సిపాలిటీ లో హైస్కూల్ లో కింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో తోకల లక్ష్మయ్య స్మారా కర్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన లిచందూరు మండల మాజీ వీప్రా తోకల వెంకన్న వారితో గందూరి నాగేష్ కారింగ్ యాదయ్య మాదగోని ఆంజనేయులు నక్కపోతు సురేష్ గారు, కారింగ్ రవీందర్(కరాటే మాస్టర్ ) నలగంటి రమేష్ గారు, రామగిరి మోహన్, సుంకోజు శ్రీను, సోమ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

ప్రభాత సూర్య చండూర్..

## ఆన్లైన్ మందుల విక్రయాలను నిషేధించాలని మెడికల్ షాపుల బంద్

**మిర్యాలగూడ మే 20:- (ప్రభాత సూర్య) :** ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ (ఎఐసీడిఎ)జాతీయ సంస్థ పిలుపు మేరకు నియంత్రణ లేని ఆన్లైన్ మందుల విక్రయాలను పూర్తిగా నిషేధించాలని కోరుతూ మిర్యాలగూడలో




బుధవారం సుమారు 200 మెడికల్ షాపులు బందు నిర్వహించారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయ ఎఓ శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం సమర్పించారు. జివిఎస్ఆర్ 220(ఇ), జివిఎస్ఆర్ 817 (ఇ) లను ఉపసంహరించుకోవాలి. అధిక డిస్కౌంట్ లపై నిషేధం విధించాలన్నారు. నకిలీ, నాసిరకం మందులపై కఠిన చర్యలుతీసుకోవాలన్నారు. ఎఐ ఆధారిత నకిలీ ప్రిస్క్రిప్షన్ లను నియంత్రించాలని బంద్ వ్యాపార ప్రయోజనాల కోసం కాదని ప్రజారోగ్యం, రోగుల భద్రత కోసం నిర్వహిస్తున్న ఉద్యమమన్నారు.కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కెమిస్ట్ అధ్యక్షుడు గోవర్ధన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.రషీద్, ప్రకాష్, కరుణాకర్ శ్యామ్ రాంబాబు వెంకటేశ్వర్లు లింగయ్య భాస్కర్ మునీర్, లక్ష్మణ్, సారథి, ప్రవీణ్ ప్రదీప్, అశోక్, సత్యం, రవి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు

# కొత్తగూడెం మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి మృతి

### పార్థివదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

**మిర్యాలగూడ మే 20:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మైనంపాటి సంజీవ రెడ్డి బుధవారం మరణించారు. మృతివార్త తెలిసి మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కొత్తగూడెం గ్రామానికి చేరుకుని సంజీవరెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంజీవరెడ్డి గ్రామ అభివృద్ధికి, ప్రజా సేవకు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మరణం గ్రామానికి తీరని లోటన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యేల వెంట చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎండి. యూసుఫ్, మట్టపల్లి సైదులు యాదవ్, అంగోతు హాతిరాం నాయక్, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, పిసికె.ప్రసాద్, సోము సైది రెడ్డి, మద్దెల విక్టర్, హట్టినాయక్, మహిమూద్, వేలిచేటి రామకృష్ణ, వేనేపల్లి పాండురంగారావు, చౌగాని



బిక్షం గౌడ్, మాలావత్ రవీందర్ నాయక్, మంచా నాయక్, ఎర్రబెల్లి పాపయ్య, ఎండీ.మహమూద్ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## న్యూయార్క్‌లో మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన ఆలేరు యువ నాయకుడు దూడల ఉదయ్ కుమార్

**ఆలేరు మే 20 ప్రభాత సూర్య.:** అమెరికా పర్యటనలో భాగంగా న్యూయార్క్ సిటీలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ట్రబుల్ షూటర్, మాజీ మంత్రి హరీష్ రావు ను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రాంతానికి చెందిన యువ నాయకుడు దూడల ఉదయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలు, యువత పాత్ర వంటి అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల పెంపుపై దూడల ఉదయ్ కుమార్ హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాస తెలంగాణవారి పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా హరీష్ రావు పేర్కొన్నట్లు తెలుస్తోంది. విదేశాల్లో ఉన్నప్పటికీ రాష్ట్ర రాజకీయాలపై, ప్రజా సమస్యలపై తెలంగాణ యువత చూపుతున్న చైతన్యం అభినందనీయమని ఆయన అన్నారు.అలాగే బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు యువత ముందుకు రావాలని హరీష్ రావు సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అనంతరం దూడల ఉదయ్ కుమార్ హరీష్ రావుకు శాలువాతో సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు





## కాలువల ద్వారా చెరువులను నింపడానికి సర్వే నిర్వహించిన అధికారులు

**తుర్కపల్లి, మే 20 ప్రభాతసూర్య :** తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామం నుండి వెళ్తున్న కొండ పోచమ్మ కెనాల్ ద్వారా వచ్చే నీటిని కొండాపురం, తిరుమలపురం, వీరారెడ్డిపల్లి గ్రామాల్లోని చెరువులను నింపడానికి శాశ్వత కాలువ ఏర్పాటు చేయుటకు బుధవారం అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సర్వే పనులను కాంగ్రెస్ నాయకుడు దొనికేనా వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి ,ఉపసర్పంచ్ నూకల శ్రీను, వార్డు సభ్యులు చాడ కరుణాకర్ రెడ్డి ,వంగ కరుణాకర్ రెడ్డి, కొండాపురం శివరాత్రి జహంగీర్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, పుర్మని సందీప్, సింగం శ్రీనివాస్ ,గోనె గణేష్, సింగం ప్రభాకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షునిగా శంకర్ నాయక్ నియామకం



**తుర్కపల్లి, మే 20 ప్రభాతసూర్య :** తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మూడవసారి ధనావత్ శంకర్ నాయక్ ను నియమించారు.ఈ సందర్భంగా బుధవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు

## ఆన్లైన్లో మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ అల్ ఇండియాలో మందుల షాపులబంద్




**తుర్కపల్లి మే 20 ప్రభాత సూర్య :** ఆన్లైన్లో మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ కెమిస్ట్రీ అండ్ రిజిస్ట్ ఏఐఓసిడి పిలుపుమేరకు దేశవ్యాప్తంగా బందు ప్రకటించిన కారణంగా తుర్కపల్లి మండలంలోని ఉన్న మందుల షాపులు మూసివేయటం జరిగింది ప్రధానంగా ఆన్లైన్ లో మందుల అమ్మకాలను నిషేధించాలని ప్రిస్క్రిప్షన్ వెరిఫికేషన్ లేకుండా విచ్చల విడిగా మందుల అమ్మకాలు జరుగుతున్నాయి కాబట్టి వాటిని నిషేధించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలి డిమాండ్ చేస్తూ నిరసన చెయ్యటం జరిగింది ఈ బంద్ లో భాగంగా తుర్కపల్లి మండలంలోని, మెడికల్ షాపులు బంద్ చెయ్యటం జరిగింది

### బీసీ కులగనన చేయాలని సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం :చిరుమర్రి కృష్ణయ్య పిసిసి డెలిగేట్ మేంబర్

**మిర్యాలగూడ, మే 20:-( ప్రభాత సూర్య):** దేశవ్యాప్తంగా బీసీ కుల గణన చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని పిసిసి డెలిగేట్ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య తెలిపారు. జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యంగా బీసీలకు ఎప్పటి నుంచి ఉన్న డిమాండ్ ను ఈరోజు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం దీనికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వంలో అమలు చేసే నామినేటెడ్ పదవులు కుల గణన ఆధారంగా పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి సహకరించిన పెద్దలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ బీసీల ఐక్యతకు ఈ యొక్క తీర్పు నిదర్శనమని, రాబోయే రోజుల్లో కూడా బీసీ లు అందరం ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని తెలిపారు.



## స్థానిక కార్మికులనే పనిలో పెట్టుకోవాలి: షేక్ యూసుఫ్



**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముస్లిం మైనార్టీల హక్కుల రాష్ట్ర అధ్యక్షులు షేక్ యూసుఫ్ మాట్లాడారు . పక్క లోకల్ వాళ్లనే పనిలో పెట్టుకోవాలి లోకల్ మేడ్ వస్తువులనే వాడాలి. తెలంగాణలో ఇతర రాష్ట్రాల వాసులు వచ్చి స్థానిక కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారు. కాబట్టి స్థానికులకే పనులు ఇవ్వాలి, స్థానికంగా తయారైన వస్తువులనే వాడాలి.సమస్య ఇతర రాష్ట్రాల నుండి తక్కువ క్వాలిటీ సరుకులు తీసుకొచ్చి ఎక్కువ క్వాలిటీ అని చెప్పి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. టీ స్టాల్ నుండి మొదలుపెట్టి సెల్ పాయింట్లు, స్వీట్ సెంటర్లు, బట్టల షాపులు, ఎలక్ట్రికల్ షాపులు వరకు ఇదే పరిస్థితి.మోసం నిత్యం అరేకు మాల్ సర్కిల్ తీసుకొచ్చి మంచి క్వాలిటీ అని ప్రజల్ని మోసం చేస్తున్నారు. కనీసం కొన్న వస్తువులకు గ్యారెంటీ కార్డు కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. అడిగితే దాడులు చేస్తున్నారు.ఆవేదన ఇదేవిధంగా ముందు ముందు ఉంటే స్థానిక సామాన్య ప్రజలు ఇతర రాష్ట్రాల లాగా వాళ్ల స్వరాష్ట్రంగా ప్రవర్తిస్తున్నారు. తెలంగాణ ప్రజలు ముందే మేల్కొనకపోతే ఇంకా ఘోరమైన పరిస్థితి చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ రంగం నిరంతరం సపరేటు అడ్డ ఏర్పాటు చేసుకొని భవన నిర్మాణ కార్మిక నిర్మాణ కి పనిచేస్తున్నారు. విచ్చలవిడిగా మద్యం తాగి రోడ్లమీద వీరంగం సృష్టిస్తున్నారు. తక్షణమే తెలంగాణ ప్రజలు మేల్కొనకపోతే ఇంక ముందు ముందు ఎన్నో చూడాల్సి వస్తుందని చెప్పారు.మొత్తంగా స్థానికులకు ఉపాధి కల్పించాలని, నాణ్యత లేని వస్తువులతో మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని షేక్ యూసుఫ్ కోరారు.

## గుర్రంపొడు మాల మహానాడు సమావేశం లో పాల్గొన్న లకుమాల మధుబాబు



**నల్గొండ ప్రభాత సూర్య:** గుర్రంపోడ్ మండల కేంద్రంలో మాల మహానాడు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు లకుమాల మధుబాబు హాజరై మాట్లాడారు. త్వరలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ఆదేశాల మేరకు మాలల భవిష్యత్ కార్యాచరణ పై నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సభ ఏర్పాటు చేస్తామని మాలలు కలిసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలోగోగు జగన్, సాగర్ నియోజకవర్గం కార్యదర్శిసల్వాది రజినీకాంత్, గుర్రంపోడ్ మండల యూత్ అధ్యక్షులుగోగు నరేష్, కల్వపల్లి వార్డు మెంబర్ గోగు నగేష్,కల్వపల్లి అధ్యక్షుడుగోగు ఆంజనేయులు, కల్వపల్లి ఉప అధ్యక్షుడుమాల మహానాడు సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడిగా కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి నియామకం ..



**ఆలేరు మే 20 ప్రభాతసూర్య :** ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి ను నియమించారు.ఈ సందర్భంగా బుధవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సాగర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి , మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు చేరవేస్తానని అన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న కారు

### ఒక్కరు మృతి ఒకరికి సెల్ఫ్ గాయాలు





**పెబ్బేరు మే 20 ప్రభాత సూర్య :** పెబ్బేరు మండల కేంద్రంలో ఎన్ హెచ్ 44 హైవేలో బుధవారం తెల్లవారుజామున 5.30 గంటలకు కర్నూలు నుండి కారులో కోట వీరనారాయణ. రామ్ చరణ్. హైదరాబాదుకు హాస్పిటల్ కొరకు వెళుతుండగా. పెబ్బేరు శ్రీకృష్ణ డెలికేసి హోటల్ దగ్గర బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న కర్ణాటక ఆర్టీసీ బస్సును వెనకాల కర్నూల్ నుంచి హైదరాబాద్ వెళుతున్న కారు ఢీకొట్టడంతో కోట వీరనారాయణ 67 సంవత్సరాలు. అకస్మాత్తుగా మృతి చెందారు. రామ్ చరణ్ కు స్వల్ప గాయాలు అయ్యాయని పెబ్బేరు ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు వీరిని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఫిర్యాదు దారుడు కోట వెంకట సాయి ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు

# సెల్ ఫోన్ దొంగలను రిమాండ్‌కు తరలించిన హత్నూర పోలీసులు









**ప్రభాత సూర్య నర్సాపూర్ మే20:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ బస్టాండ్లలో బస్సు ఎక్కుతున్న ప్రయాణికురాలు వద్ద నుండి సెల్ ఫోన్ దొంగలించిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసిన హత్నూర పోలీసులు ఈ విషయమై బాధితురాలు భర్త పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బుధవారం దౌల్తాబాద్ లోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా విచారణలో వారిరువురూ బస్టాప్ లు రన్నింగ్ బస్సుల్లో ప్రయాణికుల వద్ద నుండి మొబైల్ ఫోన్లు దొంగిలిస్తున్నట్టు ఒప్పుకున్నారని హత్నూరా ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. నిందితులు భువనగిరి జిల్లా చౌటుప్పల్ బస్టాండ్ లో, సిద్దిపేట జిల్లా వంటిమామిడి బస్టాండ్ లో, మెదక్ జిల్లా నర్సాపూర్ బస్టాండ్లలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని అన్నారు. అయితే వారు దొంగతనం చేసిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ఏ.1 నిందితునిగా బెడంపల్లి ఎల్లప్ప తండ్రి పాకిరప్ప వయసు(33) సంవత్సరాలు కులం బోయ వృత్తి ఆటో డ్రైవర్,ఏ.2 ఉయ్యూరు శ్రీనివాస్ తండ్రి లక్ష్మీనారాయణ వయస్సు సుమారు(25) సంవత్సరాలు కులం గౌడ్, వృత్తి వ్యవసాయం స్వస్థలం అనుమర్లపూడి పెద్దకాకాని మండలం గుంటూరు జిల్లా ప్రస్తుత నివాసం హనుమాన్ గల్లి, ఎల్బీనగర్ గా గుర్తించారు. నిందితుల నుండి 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలియజేశారు. అలాగే వీటి విలువ అంజాదా 85 వేల రూపాయల వరకు ఉంటుందని అన్నారు. నేరానికి ఉపయోగించిన టీఎస్27.టి 5328 నెంబర్ గల బజాజ్ ఆటోను కూడా స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు గతంలో పలు పోలీస్ స్టేషన్లలో దొంగతనం కేసుల్లో ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు తెలిపారు. ఇతనిపై మొత్తం తొమ్మిది కేసులు నమోదు అయినట్లు వీరి ఇరువురు నిందితులు అలవాటుగా బస్టాప్ ల వద్ద గుంపులుగా ఉన్న ప్రజలను లక్ష్యంగా చేసుకొని మొబైల్ ఫోన్లో దొంగిలిస్తున్నట్లు గుర్తించారు. నిందితులను అరెస్టు చేసి జిన్నారం కోర్టులో హాజరు పరచగా 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారని తెలిపారు. ప్రజలు బస్టాండ్లలో, ప్రజలు గుంపులుగా ఉన్నచోట అప్రమత్తంగా ఉండి తమ వద్ద ఉన్న విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని హత్నూర పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన ఎంపీ, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ..





**ఆలేరు మే 20 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని మండలాలు, పట్టణాలకు సంబంధించిన నూతన పార్టీ కమిటీ అధ్యక్షుల నియామక పత్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం అందజేశారు. ఆలేరు నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు కొత్త మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులను నియమించి వారికి అధికారిక నియామక పత్రాలను అందించారు. అలాగే ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల సత్యనారాయణను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.నూతనంగా మండల అధ్యక్షులుగా నియమితులైన వారిలో బొమ్మలరామారం చీర సత్యనారాయణ, తుర్కపల్లి దిరావత్ శంకర్ నాయక్, రాజపేట బూడిద పెంటయ్య, యాదగిరిగుట్ట మంగ సత్యనారాయణ, ఆలేరు గంధ మల్ల అశోక్, మోట కొండూర్ గంగాపురం మల్లేష్, గుండాల ఇమ్మిడి దశరథ గుప్తా, ఆత్మకూర్ కందడి అనంతరెడ్డి,అలాగే ఆలేరు పట్టణ అధ్యక్షునిగా కట్టేగొమ్ముల సాగర్ రెడ్డిలను నియమించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతం లక్ష్యంగా నూతనంగా నియమితులైన మండల, పట్టణ కమిటీలు సమిష్టి భావంతో పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నాయకులు పనిచేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే బాధ్యత పార్టీ నాయకులు మరియు కార్యకర్తలపై ఉందన్నారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపడంలో కమిటీ సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ ఆశయాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేసి, ఆలేరు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.అలాగే నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## ఏరియా ఆసుపత్రిలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ 43వ జన్మదిన వేడుకలు




మిర్యాలగూడ మే 20:-( ప్రభాత సూర్య): జూనియర్ ఎన్టీఆర్ 43వ పుట్టినరోజును పురస్కరించుకుని, పట్టణ అధ్యక్షులు ఇండ్ల గణేష్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం అరటిపండ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యత ?పేద వారి ఆకలి తీర్చడంలో ఉండే సంతోషం అమూల్యమైనది. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలని, సమాజంలో తోటివారికి సహాయం చేయాలనే ఆలోచన అందరిలో పెంపొందాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.యం నాయుడు, యనగండ్ల లింగయ్య జడ్జి, భాస్కర క్లబ్ సీనియర్ లయన్ లీడర్స్ ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి దంపతులు, కర్ర రాంరెడ్డి, అభిమానులు బంటు రాజు, సమ్మెట ఉంపేందర్, ధర్మతేజ, శివ శంకర్, మహేందర్, నారి, రాము, శివ, శ్రీకాంత్, నీరుడు రాంబాబు, మనోహర్, సోమయ్య పాల్గొన్నారు.

## బహదూర్‌పేట కాంగ్రెస్ అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్ ఘనంగా జన్మదిన వేడుకలు





**లేరు మే 20 ప్రభాత సూర్య..:** కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులుఆలేరు ఆరవ వార్డు బహదూర్‌పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంధమల్ల అశోక్, పట్టణ అధ్యక్షుడు కట్టేకొమ్ముల సాగర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, మాజీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఏజాస్, సర్పంచ్ వెంకటరాజు, కాంగ్రెస్ నాయకులు నీలం వెంకటస్వామి, అరె ప్రశాంత్, కానుగు బాలరాజు, జెట్ట సిద్దులు, మల్లెల శ్రీకాంత్, చిన్నం యాదగిరి, సంతోష్, పర్శ నరేష్, సంగి రంజిత్, పాము శివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వట్టిపల్లి శ్రీనివాస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# సహకార రంగాన్ని బ్రతికించాలి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపాలి

## బీజేపీ తుర్కయంజాల్ 53,56 డివిజన్ అధ్యక్షుడు ఎలిమేటి నరసింహారెడ్డి





**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** రంగారెడ్డి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (PACS), సహకార బ్యాంకుల పాలకవర్గాలకు వెంటనే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ఈరోజు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సహకార అధికారి (ఐజూ)కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి 53, 56 డివిజన్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహా రెడ్డి,సహకార బ్యాంకు వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి,రాష్ట్ర నాయకులు వద్దగోని పాపయ గౌడ్,బచ్చిగల్ల రమేష్,కొంద్రు పురుషోత్తం పాల్గొని, రైతుల తో గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ల పదవీకాలం ముగిసి ఏడాది గడుస్తున్నా కొత్త ఎన్నికలు నిర్వహించకుండా, పాత పాలకవర్గాలను రద్దు చేసి నామినేటెడ్ వ్యక్తులతో,అడ్హక్ కమిటీలతో నడపడం సహకార వ్యవస్థకే గొడ్డలిపెట్టు అని మండిపడ్డారు. నామినేటెడ్ పద్ధతి సరికాదని, వెంటనే పారదర్శకంగా ఎన్నికలు జరపాలని గౌరవ హైకోర్టు ఆదేశించినా ప్రభుత్వం కాలయాపన చేయడం కోర్టు ధిక్కరణే అవుతుందని స్పష్టం చేశారు. సహకార రంగంపై ఆధారపడిన 30 లక్షల మంది సభ్యులు, ముఖ్యంగా రైతు కుటుంబాల సంక్షేమం కోసం, రుణాలు సకాలంలో అందడం కోసం వెంటనే ఎన్నికలు నిర్వహించే వరకు బీజేపీ పోరాడుతుందని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల ప్రేమ్, మైలారం బాబు, నందగిరి సురేష్, సింగిరెడ్డి రాంరెడ్డి,యటెల్లి శేఖర్ రెడ్డి,గుండా కృష్ణ,నిట్టు శివ, పాల్గొన్నారు.

# దుర్గానగర్ చౌరస్తాలో రోస్ట్ అండ్ ఫైర్స్-- ప్రైమ్ నెస్ట్ కేఫ్ ప్రారంభం







**గండిపేట :. సూర్య ప్రతినిధి :** యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా నలుగురికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ముందుకు సాగాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. బుధవారం దుర్గానగర్‌లో యంజాల నాగేష్ నేత ఆధ్వర్యంలో రోస్ట్ అండ్ ఫైర్స్-- ప్రైమ్ నెస్ట్ కేఫ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని రిబ్బన్‌కట్ చేసి స్టోర్‌ను ప్రారంభించారు. ఇందులో బర్గర్స్, ఫిజ్జాస్, ఫ్రైడ్ చికెన్, స్నాక్స్, క్రీప్పీ ఫ్రైడ్ చికెన్, ఫైర్స్, సాండ్‌విచ్‌స్, మోమోస్, వెఫల్స్, ఐస్‌క్రీమ్స్, మోక్‌టేల్స్, స్మూతీస్, చాక్లెట్స్ తదితర సదుపాయాలు కల్పిస్తున్నారు. అనంతరం మాట్లాడుతూ వినియోగదారులకు మన్నికగా, నాణ్యమైన సౌకర్యాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. యంజ్యాల నాగేష్ మాట్లాడుతూ... సామాన్యులకు తక్కువ ధరలో పిజా బర్గ స్టోర్ ని అందించాలి అని ఉద్దేశ్యం తో ఈ స్టోర్ ని ప్రాంభించం ఇంటర్నేషనల్ బ్రాండ్స్ పోటీగా నాణ్యత కూడిన ఫుడ్ అందించాలి అనే ఉద్దేశ్యం బ్రాంచ్ ప్రాంభించం అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్ ,మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ధనంజయ్, మసూన వెంకటేష్, సరికొండ వెంకటేష్, ప్రేమ్ గౌడ్, కాశీ గారి యాదగిరి నేత, భాసశ్రీనివాస్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, బిర్రు రాధాకృష్ణ, కైరం కొండ శ్రీను సన్నావుల రామకృష్ణారెడ్డి యాంజల శేఖర్ నేత, దొంత రాజు నేత, కోట పవన్ కుమార్ నేత, ఎల్లప్ప, అడికె జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, సంతోష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, చిన్న, తదితరులు పాల్గొన్నారు......

# దుర్గానగర్‌లో ఘనంగా ప్రారంభమైన రోస్ట్ అండ్ ఫ్రైస్ - ప్రైమ్ నెస్ట్ కేఫ్

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం



**గండిపేట్ ; సూర్య ప్రతినిధి:** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ దుర్గానగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన రోస్ట్ అండ్ ఫ్రైస్ - ప్రైమ్ నెస్ట్ కేఫ్ ను బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణం లో జరిగింది. కేఫ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి యజమాని యంజాల నగేష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి కేఫ్‌ను ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేఫ్‌లో అందుబాటులో ఉంచిన ఆహార పదార్థాలు, వినియోగదారులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ కొత్త వ్యాపార సంస్థలను ప్రారంభించడం ఆనంద దాయకమని అన్నారు. ఇటువంటి ఆధునిక కేఫ్‌లు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తాయని తెలిపారు. వ్యాపార రంగంలో యువత మరింత ముందుకు రావాలని, ప్రభుత్వం కూడా వ్యాపా రాభివృద్ధికి అనుకూల వాతావరణాన్ని కల్పిస్తోందని పేర్కొన్నారు. రోస్ట్ అండ్ ఫ్రైస్ - ప్రైమ్ నెస్ట్ కేఫ్" లో కుటుంబ సభ్యులు, యువత కోసం ప్రత్యేక వాతావరణం, రుచికరమైన ఆహార పదార్థాలు, తక్షణ ఆహార వంటకాలు మరియు కేఫ్ సదుపా యాలు అందుబాటులో ఉండనున్నాయని నిర్వాహ కులు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కేఫ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్‌ఆర్‌బీఎం మినహాయింపు

### సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం

### నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి



న్యూఢిల్లీ,మే: విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్‌ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.



# అల్లుడికి వెండి చెప్పులు....

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (మే 20)ప్రతినిధి :** వెండి ధర ఆకాశాన్నంటుతున్న వేళ.. మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి తన అల్లుడి కోసం కిలోన్నర వెండితో ప్రత్యేకంగా రూపొందించిన కొల్హాపురి చెప్పులను కానుకగా అందజేశాడు. ఈ పాదరక్షల కోసం దాదాపు రూ.4 లక్షలకుపైగా ఖర్చుపెట్టారు. కొల్హాపూర్ కు చెందిన ప్రముఖ చర్మకారుడు విక్రాంత్ మాలి దాదాపు ఎనిమిది రోజులు శ్రమించి ఈ ప్రత్యేక చెప్పులను రూపొందించాడు.

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షునిగా
# గంధమల్ల అశోక్ నియామకం ..




**ఆలేరు మే 20 ప్రభాతసూర్య :** ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గంధమల్ల అశోకు ను నియమించారు. ఈ సందర్భంగా బుధవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి , మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపగడపకు చేరవేస్తానని అన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైమ్ కంట్రోల్

## తెలంగాణ స్టేట్ బోర్డ్ మెంబర్ బొట్ట నాగార్జున కి ఘన సన్మానం



**గట్టుపల్ ప్రభాత సూర్య మే20:** బుధవారం డా,,నందమూరి తారకరామారావు కళా ప్రాంగణంలో బీసీ టైమ్స్ మరియు బీసీ సమాజ్ మరియు భట్రాజ్ సామాజికవర్గం వారు ఘనంగా వీరిని సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు మునిసిపల్ కౌన్సిలర్స్ కార్పొరేటర్స్ సర్పంచులు వార్డ్ మెంబర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు ఇట్టి సన్మానాని ఉద్దేశించి తెలంగాణ బోర్డ్ మెంబర్. మాట్లాడుతూ నాకు సన్మానం చేసిన సభ్యులందరికీ అభినందనలు కృతజ్ఞతలు తెలిపినారు అదే విధంగా యువత రాజకీయాలో పాల్గొన వలసిన ఆవశ్యకత ఉన్నదని యూత్ కు దశ దిశ నిర్దేశించారు

# వాటర్ ఫిల్టర్ ప్లాంట్లను ప్రారంభించిన చైర్ పర్సన్



**చౌటుప్పల్, మే 20, ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని బుధవారం వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం మంచినీటి ప్లాంట్ ను దివిస్ యాజమాన్యం ఏర్పాటు చేయటం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్,వార్డు కౌన్సిలర్ బుడ్డా సురేష్, ఈ యల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్స్ చింతల ఉమామహేశ్వరి సాయిలు, పాక చిరంజీవి, కో ఆప్షన్ సభ్యులు పస్తం గంగారాములు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# బీరు బాటిల్‌లో కండోమ్ ప్యాకెట్.. మందుబాబు షాక్!

**సిద్ధిపేట జిల్లాలో సంఘటన**

**కింగ్‌ఫిషర్ బీరు బాటిల్‌లో కనిపించిన కండోమ్ ప్యాకెట్**

**వైన్ షాపు ఎదుట బాధితుడి ఆందోళన.. సిబ్బందితో వాగ్వాదం**

**రంగంలోకి దిగిన ఎక్సైజ్ శాఖ.. దర్యాప్తు ప్రారంభం**

బీర్ బాటిళ్లలో పురుగులు, బల్లులు రావడం గురించి విన్నాం. కానీ, ఏకంగా సీల్ చేసిన బీరు బాటిల్‌లోనే కండోమ్ ప్యాకెట్ రావడం సిద్దిపేట జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో బీరు ప్రియులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.వివరాల్లోకి వెళితే.. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లిలోని లక్ష్మీ నరసింహ వైన్ షాపులో ఓ వ్యక్తి కింగ్‌ఫిషర్ లైట్ బీర్లు కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి కొన్ని బీర్లు తాగిన తర్వాత, సీల్ తీయని మరో బాటిల్‌ను చూడగా అందులో కండోమ్ ప్యాకెట్ కనిపించడంతో షాక్‌కు గురయ్యాడు. వెంటనే ఆ బాటిల్‌ను తీసుకుని వైన్ షాపు వద్దకు వెళ్లి సిబ్బందిని నిలదీశాడు. అయితే, అక్కడి సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో అతడు మరింత ఆగ్రహానికి లోనయ్యాడు.ఈ వ్యవహారంపై బాధితుడు వెంటనే స్థానిక ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న ఎక్సైజ్ అధికారులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. వైన్ షాపునకు చేరుకుని ఘటనపై ఆరా తీశారు. అసలు సీల్డ్ బాటిల్‌లోకి కండోమ్ ప్యాకెట్ ఎలా వచ్చిందని దర్యాప్తు చేస్తున్నారు. ఇది తయారీ సమయంలో జరిగిన లోపమా? లేక ఎవరైనా కావాలనే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారా? అనే కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు.ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మందుబాబులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

**ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన రవాణాశాఖ**

హైదరాబాద్:రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాసంస్థలు జూన్‌లో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులను రవాణా చేసే అన్ని విద్యాసంస్థల బస్సులు , ఇతర వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకొని నడుపుతున్న వాహనాలు, భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్ కచ్చితంగా ఉండాలని సూచించారు. వాహనాలలో అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవర్లకుడ్రైవింగ్ లైసెన్స్ , అనుభవం , ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ÷ర్ ఎక్సిటింగ్విషర్, ఎమ్జర్గ÷న్సీ ఎగ్జిట్ వంటి భద్రతా సౌకర్యాలు, విద్యార్థుల భద్రత కోసం అటెండర్‌ను నియమించాలన్నారు. ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న వాహనాలు లేదా ఓవర్‌లోడ్ చేస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేస్తామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకునే వాహనాలలో తమ పిల్లలను పంపవద్దని తల్లిదండ్రులకు రవాణా శాఖ సూచించింది.

## అత్తాపూర్ యువతి కిడ్నాప్ కేసు సుఖాంతం

**ఛేజ్ చేయడంతో పారిపోయిన దుండుగులు**

హైదరాబాద్: అత్తాపూర్‌లో యువతి కిడ్నాప్ కథ సుఖాంతంగా ముగిసింది. ఎట్టకేలకు యువతిని పోలీసులు ట్రేస్ చేశారు. మలక్‌పేట్‌లోని తన ఇంట్లోనే యువతి సేఫ్‌గా ఉన్నట్లు తెలిపారు. ఫోన్ నంబర్ ఆధారంగా యువతిని పోలీసులు గుర్తించారు. అత్తాపూర్ జోయ్ ఆస్పత్రి వద్ద అర్ధరాత్రి యువతి కిడ్నాప్ అవడం సంచలనం సృష్టించింది. ఓ యువతిని కొందరు వ్యక్తులు థార్ కార్‌లో వచ్చి అందరూ చూస్తుండగానే బలవంతంగా కిడ్నాప్ చేశారు. విషయం తెలిసిన వెంటనే అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగారు. యువతిని కిడ్నాప్ చేసిన కారును ఛేజ్ చేశారు. అయితే కిడ్నాపర్లు పోలీసులకు చిక్కకుండా పారిపోయారు. కార్‌కు నంబర్ ప్లేట్ లేకపోవడంతో వివరాలు సేకరించడం పోలీసులకు కష్టంగా మారింది. జోయ్ హాస్పిటల్ హౌస్ కీపింగ్ సూపర్వైజర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యువతిని కొందరు వ్యక్తులు బలవంతంగా కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే కిడ్నాప్‌కు ముందు యువతి ఆస్పత్రి పక్కనే ఉన్న రత్నదీప్ సూపర్ మార్కెట్‌కు వెళ్లి అక్కడ కొన్ని వస్తువులను కొనుగోలు చేసి.. ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఫోన్ నంబర్ ఆధారంగా.. మలక్‌పేటకు చెందిన యువతిగా నిర్ధారించారు. అక్కడకు వెళ్లి చూడగా.. యువతి తన ఇంట్లోనే సేఫ్‌గా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## రాయలసీమలో తొలి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్

**11 నెలల రికార్డు టైమ్‌లో పూర్తి చేసిన ఎస్ఎఇఎల్**

**త్వరగా పూర్తి చేయడంపై చంద్రబాబు ఎక్స్ వేదికగా ప్రశంసలు**

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా ఏపీ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024' కింద తొలి భారీ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి అయ్యింది. రాయలసీమలో ఎస్ఎఇఎల్ సంస్థ ఏర్పాటు చేసిన 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. రికార్డు స్థాయిలో కేవలం 11 నెలల్లోనే నిర్మాణం పూర్తి చేసుకుని.. ఈ నెల 22న ప్రారంభం కానుంది. కాగా, ఈ ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మక విజయంగా నిలిచింది.





# రైల్వే కార్మికుల సేవలకు డా.చిలుకు స్వామికి "శ్రమశక్తి" అవార్డు

**3600 దరఖాస్తుల్లో ఎంపికైన చిలుకు స్వామి**

**కార్మిక సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం**

**చిలుకు స్వామి సేవలు ప్రశంసనీయం : గొంగిడి సునీత**

**కార్మిక సంక్షేమ పోరాటానికి దక్కిన ప్రతిష్టాత్మక అవార్డు**

**ఆలేరు మే20 ప్రభాత సూర్య:** సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్‌లో కార్మికుల సంక్షేమం కోసం డా. చిలుకు స్వామి అందించిన సేవలు ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత,టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు.ఆలేరు మండలం కొల్లూరు గ్రామ శివారులోని కేసీఆర్ ఫంక్షన్ హాలులో బుధవారం నిర్వహించిన డా. చిలుకు స్వామి అభినందన సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక శ్రమశక్తి అవార్డుతో డా. చిలుకు స్వామిని గౌరవించడం అభినందనీయమన్నారు.శ్రమశక్తి అవార్డుకు చిలుకు స్వామి ఎంపిక కావడం సాధారణ విషయం కాదని, దాదాపు 3600కు పైగా వచ్చిన దరఖాస్తుల్లో ఆయన ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. కార్మిక నాయకుడిగా విశేష సేవలు అందించిన వారికే ఇలాంటి గౌరవం దక్కుతుందని తెలిపారు. షారాజీపేట గ్రామంలో చిలుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలు కూడా ప్రశంసనీయమన్నారు.ఈ సందర్భంగా శ్రమశక్తి అవార్డు గ్రహీత డా. చిలుకు స్వామి నిరోషా మాట్లాడుతూ, ఈ అవార్డు తన వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదని, ప్రతి కార్మికుడి చెమటకు దక్కిన గౌరవమని అన్నారు. అవార్డు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై విశ్వాసం ఉంచిన సౌత్ సెంట్రల్ రైల్వే ఉద్యోగులు, కార్మిక సోదరులకు రుణపడి ఉంటానన్నారు. రైల్వే



ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలిపారు. శ్రమశక్తి అవార్డును ప్రతి కార్మికుడికి అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం డా. చిలుకు స్వామి నిరోషా దంపతులను రైల్వే ఉద్యోగులు, గ్రామస్తులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. చిలుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కళాకారుల నృత్యాలు, గాన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సెక్రటరీ పి. రవీందర్, దేవులపల్లి రాఘవేందర్, రాజేందర్, ఏలేందర్ కుమారస్వామి, తిరుపతిరావు, మొగలగాని మల్లేశం, జూకంటి అనిల్, పాకాల మౌనిక హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో దారుణం..

**పట్టపగలు నడి రోడ్డుపై మహిళ పట్ల యువకుడి అసభ్య ప్రవర్తన..**

**హైదరాబాద్‌లో పట్టపగలు బిడ్డతో వెళు్తన్న మహిళపై వేధింపులు**

**అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఘటన.. సీసీటీవీలో రికార్డైన దృశ్యాలు**

**వీడియో వైరల్ కావడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు**

**సుమోటోగా కేసు నమోదు చేసుకున్న నార్సింగి పోలీసులు.. నిందితుడి కోసం గాలింపు**

**నిందితుడిని గుర్తించేందుకు 50కి పైగా సీసీటీవీ కెమెరాల పరిశీలన**

హైదరాబాద్ నగరంలో పట్టపగలు, నడిరోడ్డుపై ఓ మహిళ పట్ల యువకుడు అసభ్యంగా ప్రవర్తించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. తన బిడ్డతో కలిసి ఇంటికి



వెళ్తున్న మహిళను వెనుక నుంచి వచ్చి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డ్ కావడం, ఆపై సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నగరవాసుల్లో భయాందోళనలు, ఆగ్రహం వ్యక్తమవుతున్నాయి. నివాస ప్రాంతాల్లో మహిళల భద్రతపై ఈ ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం 1:44 గంటల సమయంలో మణికొండ-నెక్నాంపూర్ పరిధిలోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఈ ఘటన జరిగింది. ప్రాణతి ఈషా అపార్ట్‌మెంట్ సమీపంలో ఓ మహిళ తన బిడ్డను ఎడమ చేతితో ఎత్తుకుని, కుడి చేతిలో గొడుగు పట్టుకుని నడుచుకుంటూ వెళ్తోంది. ఎండ తీవ్రంగా ఉండటంతో ఇద్దరికీ గొడుగు అడ్డుపెట్టింది. ఆ సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ టీనేజ్ యువకుడు, ఆమె దుస్తులను పైకి లాగి అసభ్యంగా ప్రవర్తించాడు.ఆకస్మిక పరిణామంతో ఏం జరిగిందో అర్థం కాక ఆ మహిళ వెంటనే వెనక్కి తిరిగింది. అప్పటికే ఆ యువకుడు అక్కడి నుంచి పారిపోయాడు. కొద్ది క్షణాలు నిశ్చేష్టురాలైన ఆమె, ఆ తర్వాత ఆ యువకుడు పారిపోయిన వైపు నడిచివెళ్లడం సీసీటీవీ ఫుటేజీలో స్పష్టంగా రికార్డ్ అయింది. రంగంలోకి పోలీసులు.. ప్రత్యేక బృందాల ఏర్పాటుఈ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ కావడంతో నార్సింగి పోలీసులు వెంటనే స్పందించారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించి, కేసు నమోదు చేశారు. గుర్తు తెలియని నిందితుడిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద స్టాకింగ్, మహిళల గౌరవానికి భంగం కలిగించడం వంటి సెక్షన్ల కింద కేసు ఫైల్ చేసినట్లు ఇన్ స్పెక్టర్ జి. హరికృష్ణ రెడ్డి తెలిపారు. నిందితుడిని గుర్తించి, అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. "సీసీటీవీ ఫుటేజీని ఫ్రేమ్ బై ఫ్రేమ్ విశ్లేషిస్తున్నాం. నిందితుడి కదలికలను గుర్తించేందుకు చుట్టుపక్కల ఉన్న మరిన్ని కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నాం" అని ఇన్ స్పెక్టర్ వివరించారు. దర్యాప్తులో భాగంగా ఇప్పటికే ఆ ప్రాంతంలోని 50 నుంచి 60 సీసీటీవీ కెమెరాలను పరిశీలించినట్లు అధికారులు పేర్కొన్నారు.

# మండుతున్న ఎండలు.. రేవంత్ కీలక సూచనలు

**తెలంగాణలో రోజురోజుకూ ముదురుతున్న ఎండలు..అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్న సీఎం**

**వడదెబ్బకు గురైన వారికి తక్షణ వైద్యం అందించేలా వైద్య సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని ఆదేశం**

తెలంగాణలో రోజురోజుకూ ముదురుతున్న ఎండల తీవ్రత, వడగాడ్పులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్న వాతావరణ శాఖ (×వీణ) హెచ్చరికల నేపథ్యంలో సీఎం స్పందించారు. జిల్లాల్లో మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, జిల్లా కలెక్టర్లకు తగిన దిశానిర్దేశం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ ఎండల తీవ్రతను తట్టుకునేందుకు వీలుగా ప్రజల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా ఆసుపత్రుల వరకు ఓఆర్ఎస్ (ూ=ూ) ప్యాకెట్లను భారీగా అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. వేసవి దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు. వడదెబ్బకు గురైన బాధితులకు ఆసుపత్రుల్లో తక్షణమే మెరుగైన వైద్యం అందించేలా సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని ఆదేశిస్తూనే, పట్టణ ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం వేళల్లో ప్రయాణాలు చేయకుండా సురక్షితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## ఫీజురీయింబర్స్‌మెంట్‌కు కొత్త రూల్

తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్‌లో పేరు సరిపోలాలి.. లేదంటే దరఖాస్తు ముందుకెళ్లదు. ఈ మేరకు ఫీజుల చెల్లింపు కొత్త విధానంలో తెలంగాణ ప్రభుత్వం సంస్కరణను తీసుకొచ్చింది. తాజా నిర్ణయంతో దాదాపు 20శాతం మంది ఆధార్‌లో మార్పులు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఒకవేళ తప్పులు ఉంటే ఈ వేసవి సెలవులుముగిసే లోపు సరి చేసుకోవాలని సూచిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియలో కీలక సంస్కరణను తీసుకొచ్చారు. రాష్ట్రంలో విద్యార్థులు ట్యూషన్ ఫీజ్, స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో.. పదోతరగతి మెమోలో ఉన్న పేరు.. ఆధార్‌లోని పేరు, ఇంటిపేరు ఒకేలా ఉండాలని ప్రభుత్వం తెలిపింది. ఒకవేళ ఈ రెండు సరిపోలకపోతే విద్యార్థి దరఖాస్తు ప్రాసెస్ చేయరు.. అక్కడే ఆగిపోతోంది. ఈ మేరకు విద్యార్థులు పదో తరగతి హాల్‌టికెట్ నంబర్, డేట్ ఆఫ్ బర్త్ (పుట్టినతేదీ), ఏ సంవత్సరంలో పదోతరగతి పూర్తయ్యింది వంటి వివరాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులకు సంబంధించి ఈ వివరాలన్నీ సరిపోలితేనే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం వస్తుంది.విద్యార్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో కులం, ఉపకులం, ఆధార్ నంబరు, విద్యార్థి మొబైల్ నంబరు, యూనివర్సిటీ, జిల్లా, మండలం, కాలేజీ పేరు కూడా నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ వివరాల్లో పదోతరగతి మెమోలో, ఆధార్‌లో పేరు సరిపోలితేనే దరఖాస్తు ప్రాసెస్ ప్రారంభమవుతుంది. ఇలా విద్యార్థి దరఖాస్తు చేసుకున్న తర్వాత ఓ ఐడీ వస్తుంది.. అప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ దరఖాస్తు తొలివిడత పూర్తవుతుంది. అలాగే రెన్యువల్ విద్యార్థుల ఆధార్, పదోతరగతి పేరు సరిపోలాల్సిందే అంటున్నారు అధికారులు. తొలివిడతలో దరఖాస్తు పూర్తిచేసిన విద్యార్థులు మీసేవ కేంద్రాల్లో ఆధార్ ఆథెంటికేషన్ ప్రాసెస్ పూర్తిచేయాలి. అనంతరం విద్యార్థులు దరఖాస్తులో వివరాలు పూర్తిచేసి, ఆన్‌లైన్లో సమర్పించాల్సి ఉంటుంది.ప్రతి ఏటా రాష్ట్రంలో ట్యూషన్ ఫీజుల కోసం ఏటా 12 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరందరికి ప్రభుత్వం రూ.2400 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులు గతంలో ఆధార్ ధ్రువీకరణ చేస్తే ఫీజు రీయింబర్స్‌మెంట్ మంజూరయ్యేది. తెలంగాణలో జాతీయ ఉపకార వేతనాల విధానం ప్రకారం ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఎస్సీ విద్యార్థులకు చెల్లిస్తున్నట్లుగా ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులకు వారి వ్యక్తిగత బ్యాంకు అకౌంట్‌లలో నేరుగా ట్యూషన్ ఫీజులు, స్కాలర్‌షిప్‌లు జమచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.కొత్త విధానం ప్రకారం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలంటే దాదాపు 20 శాతం మంది ఆధార్‌లో పేరు సవరించుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఈ వేసవి సెలవులు ముగిసేలోగా.. ఆధార్‌లో పేర్కొన్న పేరు, ఇంటిపేరులో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు ప్రారంభమయ్యే నాటికి దరఖాస్తు చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. అంతేకాదు తప్పనిసరిగా ఆధార్ మొబైల్ అనుసంధానం చేసుకోవాలి. ఆధార్ లింక్ చేసి ఉన్న బ్యాంక్ అకౌంట్ కూడా ఉండాలి. విద్యార్థి బ్యాంక్ అకౌంట్‌లో వివరాలు, ఆధార్ నంబర్ తనిఖీ తర్వాతే ఫీజులు మంజూరు చేస్తారు. మంజూరవుతాయి.

## బీఆర్ఎస్ ఖాళీయే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్

తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతోంది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్యంగా 8 స్థానాలను కైవసం చేసుకుని, ఓట్ల శాతాన్ని భారీగా పెంచుకున్న కమలదళం, ఇప్పుడు మిషన్ 2028 లక్ష్యంగా పావులు కదుపుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడమే కాకుండా, బీఆర్ఎస్‌ను మూడో స్థానానికి పరిమితం చేసేలా బీజేపీ అగ్రనాయకత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. పదేళ్లపాటు చక్రం తిప్పిన బీఆర్ఎస్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఓటమి తర్వాత ఆ పార్టీ నుంచి వలసలు కొనసాగుతుండగా, వాటిని తమకు అనుకూలంగా మార్చుకోవడంలో బీజేపీ విఫలమవుతోంది. కానీ బీఆర్ఎస్ ఉనికిని క్రమంగా దెబ్బతీస్తూ, ఆ పార్టీకి ఉన్న ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని ఆక్రమించేందుకు కమలనాథులు సిద్ధమయ్యారు.బీఆర్ఎస్ నుంచి వలసలు పెరగడం వల్ల ఆ పార్టీ కేడర్ చెల్లాచెదురవుతోంది. గతంలో కాంగ్రెస్‌ను వ్యతిరేకించిన ఓటర్లు ఇప్పుడు బీఆర్ఎస్‌ను బలహీనంగా భావించి, కమలం వైపు చేరుతారని నమ్ముతున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు బీజేపీ స్టేట్ ఆఫీస్‌కు రావడం పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో కలిసి ఢిల్లీలో నరేంద్ర మోదీని కలిశారు. దీంతో బీఆర్ఎస్‌లో ఒక్కసారిగా కలకలం రేగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో సహా కమలం గూటికి చేరేందుకు రెడీ అయ్యారన్న వార్తలు ఒక్కరిద్దరు కాంగ్రెస్ సీనియర్ నేతలను చేర్చుకునేలా పావులు కదుపుతున్నారట. జీహెచ్ఎంసీ, మల్కాజ్ గిరి కార్పొరేషన్, సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలో పాగా వేసేలా బలమైన నేతలను తమ వైపునకు తిప్పుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట. నరేంద్ర మోదీ సభ వేదికగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలను బీజేపీలోకి తీసుకోవడం ద్వారా ఆ రెండు పార్టీలకు షాక్ ఇవ్వాలనే ప్లాన్ నడుస్తోందట.మోదీ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్టేట్ బీజేపీ లీడర్లు..ఇక మోదీ సభకు ముందు, ఆ తర్వాత అన్నట్టుగా పార్టీ దూకుడు పెంచాలని డిసైడ్ అయ్యారట. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో ఉన్న బలమైన నేతలను, ఆయా పార్టీలో ఉన్న అసంతృప్త నేతలను ఐడెంటిఫై చేసి వారిని దశల



ఇప్పుడు రూటు మార్చాలనుకుంటోంది. నియోజకవర్గస్థాయి నేతలు లేకపోవడం ఆ పార్టీకి సమస్యగా మారింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, బలమైన కేడర్‌ను ఆకర్షించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని డిసైడయింది. బీఆర్ఎస్ రాజకీయ ఉనికి ముగిసింది అనే సంకేతాలను ప్రజల్లోకి బలంగా పంపడం ద్వారా, ఆ పార్టీ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది.బీజేపీ రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతలుగా ఉన్న ఈటల రాజేందర్ ,కేంద్ర మంత్రి బండి సంజయ్ భిన్నమైన వ్యూహాలతో పనిచేస్తున్నారు. బీఆర్ఎస్ అంతర్గత పరిణామాలు తెలిసిన ఈటల, ఆ పార్టీలోని అసంతృప్త నేతలతో టచ్‌లో ఉంటూ ఆపరేషన్ ఆకర్ష్ ను పర్యవేక్షిస్తుండగా.. బండి సంజయ్ తనదైన శైలిలో హిందూత్వ ఎజెండా, యువతను ఆకట్టుకునేలా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నారు. సంస్థాగతంగా బలంగా ఉన్న ప్రాంతాల్లో పట్టు నిలుపుకుంటూనే, బలహీనంగా ఉన్న దక్షిణ తెలంగాణలో పార్టీని విస్తరించడమే వీరిద్దరి ప్రధాన లక్ష్యం.రాష్ట్రంలో ఇప్పుడు రాజకీయాలు క్రమంగా ద్వైపాక్షికంగా మారుతున్నాయి. ఒకప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగా ఉన్న పోరు, ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ గా రూపాంతరం చెందుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బలం, రాష్ట్రంలో పెరుగుతున్న ప్రజాదరణను చూపిస్తూ.. భవిష్యత్తులో కాంగ్రెస్‌ను ఢీకొట్టే ఏకైక శక్తి బీజేపీయేనని నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో వస్తున్నాయి. అయితే బీజేపీలో చేరికపై మల్లారెడ్డి కోడలు ప్రీతీరెడ్డి క్లారిటీ ఇచ్చినా..వారి కుటుంబం వేస్తున్న అడుగులు బీజేపీలో చేరేలా ఉన్నాయనే చర్చ నడుస్తోంది. ఇప్పుడు ఇదే అంశం బీఆర్ఎస్‌లోనూ చర్చకు దారి తీసిందంటున్నారు. నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అల్లుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి కొడుకు భద్రారెడ్డి, కోడలు ప్రీతీరెడ్డి బీజేపీలో చేరబోతున్నారా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. బీజేపీ నేతలు కూడా ఈ అంశంపై నర్మగర్భంగా స్పందిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.ఇక గ్రేటర్‌లో కీలకంగా ఉన్న కాంగ్రెస్ నేతలే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్‌కు తెర లేపేందుకు సిద్ధమయ్యారట కమలనాథులు. గ్రేటర్ పరిధిలో ఉన్న వారీగా కమలం గూటికి చేర్చుకోవాలనేది ప్లాన్ అంటున్నారు. మరి మోదీ సభ వేదికగా బీజేపీలో చేరేదెవరో చూడాలి 2028 నాటికి తెలంగాణలో అధికారం చేపట్టడం అసాధ్యం కాదని పార్టీ గట్టి నమ్మకంతో ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో బీజేపీ గ్రాఫ్ పెరుగుతున్న మాట వాస్తవం. పార్లమెంట్ ఫలితాల జోష్‌ను అలాగే కొనసాగించి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తేనే మిషన్ 2028 విజయవంతం అవుతుంది. బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా దెబ్బతీసి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడంలో బీజేపీ ఎంతవరకు సఫలమవుతుందనే దానిపైనే ఆ పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంది.



## కాంగ్రెస్ పార్టీలో పదవుల చిచ్చు

అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల పంపకం అనేది ఏ పార్టీకైనా ఒక కత్తిమీద సాము లాంటిదే. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉండి, కష్టకాలంలో పార్టీ జెండా మోసిన అసలైన కార్యకర్తలకు గుర్తింపు దక్కనప్పుడు వారిలో ఆవేదన కలగడం సహజం. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో కనిపిస్తున్న ఈ పరిణామాలు చూస్తుంటే, పార్టీని గెలిపించిన 'గ్రౌండ్ లెవల్' నేతలు ఇప్పుడు తమ ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అర్థమవుతోంది. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత అసంతృప్తి చల్లారకముందే, ఇప్పుడు ఖమ్మం, మంచిర్యాల జిల్లాల్లో కూడా అసమ్మతి సెగలు రేగడం గమనార్హం తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో పదవుల పంపకం చిచ్చు రేపుతోంది. క్షేత్ర స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన తమను విస్మరించి, కొత్తగా వచ్చిన వారికి లేదా ఒకే వర్గానికి పెద్దపీట వేస్తున్నారని సీనియర్ నాయకులు మండిపడుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో రాజీనామాల పర్వం కొనసాగుతుండడం పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారింది. ఖమ్మంలో రేణుకా చౌదరి వర్గం ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న రేణుకా చౌదరి వర్గం ఇప్పుడు బహిరంగంగానే తమ నిరసనను వ్యక్తం చేస్తోంది. జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల్లో రేణుకా చౌదరి వర్గానికి చెందిన ఒక్క నేతకు కూడా పదవి దక్కకపోవడంపై ఆ వర్గం తీవ్ర ఆగ్రహంతో ఉంది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. 'పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పనిచేసిన మాకు గుర్తింపు ఎక్కడ?' అని వారు నిలదీస్తున్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఎమ్మెల్యే వినోద్ గెలుపునకు అహర్నిశలు శ్రమించిన సీనియర్లను కాదని, కొత్త వారికి పదవులు కట్టబెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలకు నిరసనగా కాసీపేట మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు పార్టీకి రాజీనామా చేశారు. ఇది పార్టీ క్యాడర్‌లో గందరగోళానికి దారితీస్తోంది. నిజమైన కార్యకర్తల ఆవేదన పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసిన వారు ఇప్పుడు తమను 'సెకండ్ క్లాస్' సిటిజన్స్‌లా చూస్తున్నారని భావిస్తున్నారు. పదవులన్నీ కేవలం ఒకే వర్గానికి లేదా ఒకే నాయకుడి అనుచరులకే ఎలా ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత పెరగడం, పాత తరం నాయకులను పక్కన పెట్టడం వల్ల పార్టీ అంతర్గత క్రమశిక్షణ దెబ్బతింటోందని విశ్లేషకులు భావిస్తున్నారు. జీవన్ రెడ్డి వంటి ఉద్దండులే పార్టీని వీడుతున్నారనే వార్తల నేపథ్యంలో, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ అసమ్మతిని ఎలా చల్లారుస్తారన్నది ఆసక్తికరంగా మారింది. జిల్లాల్లో పేరుకుపోయిన ఈ అసంతృప్తిని త్వరగా పరిష్కరించకపోతే, అది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.




## కవితకు తమిళ ఎన్నికల ఊపు

భారత్ రాజకీయాల్లో తమిళనాడు ఎప్పుడూ కొత్త ట్రెండ్ సృష్టిస్తూ వస్తోంది. తాజా ఫలితాల్లో ఇది మరోసారి రుజువు చేసింది. ఇప్పుడు ఈ మార్పు దేశ రాజకీయాలను మార్చబోతోందనే చర్చ మొదలైంది. ఇప్పుడు ఇక్కడ ప్రజలు ఇచ్చిన తీర్పు ఒక రాష్ట్రానికే పరిమితం కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. తమిళ ప్రజలు పంపిన ఈ సంకేతం దేశమంతటా ప్రతిధ్వనిస్తుందని అభిప్రాయపడ్డారు. తమిళనాడులో కొత్త రాజకీయ శక్తులు, ముఖ్యంగా నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే సాధిస్తున్న విజయాన్ని పరోక్షంగా కవిత ప్రస్తావించారు. దీనిపై సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని పోస్టు చేశారు. ఆమె మాటల్లో చెప్పాలంటే ఇది కేవలం ఒక ఎన్నికల ఫలితం కాదు, పాత రాజకీయ చరిత్రను తిరగరాయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. భ్రష్టు పట్టిపోయిన ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని, కొత్త తరం నాయకత్వం, విభిన్నమైన రాజకీయ ఆలోచనలు ప్రజల ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలు పాత పద్ధతులతో ఎందుకు విసిగిపోయారని కవిత అన్నారు. కేవలం అధికారమే పరమావధిగా పని చేసే నాయకుల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. వారిపై ఉన్న అసహనం కారణంగానే ప్రజలు ప్రత్యామ్నాయ శక్తులవైపు మొగ్గ చూపుతున్నారని పేర్కొన్నారు. వ్యవస్థలో పేరుకుపోయిన లోపాలను సరిదిద్దాలంటే కొత్త రాజకీయ శక్తులు రావాడం అనివార్యమని అభిప్రాయపడ్డారు.తెలంగాణలో తనదైన ముద్ర రాజకీయ ముద్ర వేయాలని చూస్తున్న కవితకు తమిళనాడు ఎన్నికల ఫలితం ఒక ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి. అందుకే రాజకీయ చరిత్రను తిరగరాయాల్సిన సమయం వచ్చిందని ఆమె చేసిన కామెంట్స్ టీఆర్ఎస్ ఆలోచనను స్పష్టం చేస్తున్నాయి. కొత్తగా పార్టీ పెట్టిన తను కొత్త ఆలోచనలతో వస్తున్నానని ప్రజలకు మంచి చేసే తమలాంటి వారిని ప్రజలు ఆదరించాలని చెబుతున్నారు. బీఆర్ఎస్‌తో విభేదించిన కవిత గత నెలలోనే టీఆర్ఎస్ పేరుతో కొత్త పార్టీ పెట్టారు. ఐదు ముఖ్యమైన లక్ష్యాలతో పార్టీ పెట్టినట్టు వెల్లడించారు. వాటి కోసం తాను పోరాడతానని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమిళనాడులో కూడా పార్టీ పెట్టిన రెండేళ్లలోనే ప్రజలకు చేరువైన టీవీకే మాదిరిగానే తాను కూడా ప్రజలు చేరువ అయ్యేందుకు కవిత ప్రయత్నిస్తున్నారు. అందుకే కొత్త తరం ఆలోచనలతో వస్తున్న తమ లాంటి వారికి ప్రజలు ఛాన్స్ ఇవ్వాలని సూచిస్తున్నారు. ఇదే విషయాన్ని తన సోషల్ మీడియా పోస్టు ద్వారా చెప్పుకొచ్చారు.

## ఆగస్ట్ నుంచి మూసీ ప్రాజెక్టు పనులు ప్రారంభం



మూసీ నది సుందరీకరణకు ముహూర్థం ఖరారైంది. ఈ ఏడాది ఆగస్ట్ నుంచి మూసీ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయి.మూసీ ప్రాజెక్టుపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ వివరాలను అధికారులు మంత్రులకు అందజేశారు. ఈ నేపథ్యంలో తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఆగస్ట్ నుంచి పనులు ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.మూసీ నది సుందరీకరణ దిశగా అడుగులు పడుతున్నాయి. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టు నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమై వివిధ అంశాలపై చర్చించింది. ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ పరిశీలించింది. ఈ నేపథ్యంలోనే తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. తొలి దశ పనులకు సంబంధించి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకుతో చర్చలు ముగిసినట్లు అధికారులు మంత్రులకు తెలియజేశారు.మరోవైపు ప్రాజెక్టు తొలిదశలో నిర్మాణాలపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్ల మేరకు పనులు ప్రారంభించాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువగా ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని కేబినెట్ సబ్ కమిటీ సూచించింది. మరోవైపు ఆగస్టు నెల నుంచి పనులను ప్రారంభించి.. 2027 డిసెంబర్ నాటికల్లా పూర్తిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టు ప్రజా భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, వారి ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రాజెక్టును రూపొందించాలని అధికారులకు స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రాజెక్టు అలైన్‌మెంట్‌లో మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా చూడాలని అధికారులకు స్పష్టం చేసింది.మరోవైపు మొత్తం 55 కిలోమీటర్ల మేరకు మూసీ ప్రాజెక్టును చేపడుతున్నారు. 5 దశల్లో ఈ ప్రాజెక్టు పనులు జరగనున్నాయి. తొలి దశలో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌ల నుంచి బాపుఘాట్ వరకూ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రాజెక్టులో భాగంగా మూసీ నదిలోని చెత్తను తొలగిస్తారు. రివర్ బెడ్ ప్రొఫైలింగ్ చేపడతారు. రిటైనింగ్ వాల్స్, రెండు వైపులా రహదారులు, మురుగు కాలువలు, బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపడతారు.డిసెంబర్ 2027 నాటికల్లా ప్రాజెక్టును పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతోంది






# నన్ను ఎగతాళి చేశారు.. నేషనల్ అవార్డ్‌తో సమాధానం చెప్పా

తమిళ స్టార్ హీరో ధనుష్ నటించిన తాజా చిత్రం 'కర' ప్రీ రిలీజ్ ఈవెంట్ చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ధనుష్‌కు ఆయన కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన 'పొల్లాదవన్' సినిమాలో ఉపయోగించిన బైక్ నంబర్ ప్లేట్‌ను జ్ఞాపికగా అందించారు. దాంతో ధనుష్ పాత రోజులను గుర్తు చేసుకున్నారు. తన కెరీర్ మలుపు తిరిగిన క్షణాలను అభిమానులతో పంచుకున్నారు. వెట్రిమారన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'పొల్లాదవన్' నా కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. ఆ సినిమాకు ముందు నన్ను చూసి చాలా మంది చాలా బక్కగా ఉన్నావని ఎగతాళి చేసేవారు. కానీ 'పొల్లాదవన్'లో నేను మొదటిసారి సిక్స్ ప్యాక్‌తో కనిపించినప్పుడు ప్రేక్షకులు చప్పట్లతో, ఈలలతో నన్ను స్వాగతించారు. నా జీవితంలో అది మర్చిపోలేని క్షణం. మన ఆలోచనలే మన భవిష్యత్తును నిర్ణయిస్తాయి. భగవద్గీతలో చెప్పినట్లుగా 'యద్భావం తద్భవతి'. మనం ఏదైనా బలంగా నమ్మితే, దాన్ని సాధించగలం. నా కెరీర్ ప్రారంభ రోజులైన "2002-03 సమయంలో నాకు జాతీయ అవార్డు వస్తుందని ఎవరైనా అంటే అందరూ నవ్వుకునేవారు. కానీ నాకు నా మీద నమ్మకం ఉంది. ఏదో ఒకరోజు ఆ అవార్డు నా చేతిలో ఉంటుందని గట్టిగా నమ్మాను. చివరకు అదే జరిగిందని ధనుష్ అన్నారు. తన పట్టుదల, కృషికి ప్రతిఫలంగా 2010లో ఆడుకాలం, 2019లో అసురన్ చిత్రాలకు ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారాలు అందుకున్నారు. అంతేకాదు, నిర్మాతగా కూడా కాక ముట్టై, విసారణై వంటి చిత్రాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇక 'కర' సినిమా విషయానికి వస్తే ధనుశ్, మమిత బైజు జంటగా నటించారు. ఈ సినిమాకు విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించారు. ఈశారి గణేశ్ నిర్మించిన ఈ మూవీ ఏప్రిల్ 30న రిలీజ్ కానుంది.

## అలాంటి ప్రశ్న వేయడమే తప్పు : శ్రియ

ఇంతకుముందు హీరోయిన్లను వెంటాడే భయాల్లో ఒకటి పెళ్లి, మరొకటి వయసు. పెళ్లి అయితే హీరోయిన్ అవకాశాలు పోతాయేమోనన్న భయం ఎక్కువగా ఉండేది. అదేవిధంగా వయసు మీరితే అందం కరిగిపోతుందనే భయం కూడా ఉండేది. అయితే ఇప్పుడా భయం ఎవరిలోనూ కనిపించడంలేదు. పెళ్లి అయ్యి, నాలుగు పదుల వయసు దాటిన నటీమణులు కూడా అగ్ర కథానాయికలుగా రాణిస్తున్నారు. కొందరు పెళ్లిళ్లు చేసుకుని కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉండి మళ్లీ నటించడానికి సిద్ధం అవుతున్నారు. అలాంటి వారిలో శ్రియ ఒకరు. ఈ భామ దక్షిణాదిలో అగ్ర కథానాయకిగా వెలుగొందారు. కాగా వివాహానంతరం నటనకు కొద్ది కాలం దూరంగా ఉన్న శ్రియ ఇప్పుడు మళ్లీ నటించడంపై పూర్తిగా దృష్టి సారిస్తున్నారు. ఇటీవల సూర్య హీరోగా నటించిన రెట్రో చిత్రంలో స్పెషల్ సాంగ్‌లో నటించి మెప్పించారు. ఈ భామను ఇటీవల 43 మూడేళ్ల వయసులో ఇంత అందాన్ని ఎలా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు, ఎలా అవకాశాలను అందుకుంటున్నారు అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రియ బదులిస్తూ వయసును బట్టి నటీమణులను అంచనా వేయరాదంటూ ఘాటుగా పేర్కొన్నారు. అసలు ఈ ప్రశ్న వేయడమే తప్పు అన్నారు. వయసుతో పని ఏముంది? పెళ్లి అయితే నటీమణుల పని అయిపోతుంది అన్న ఆలోచనే రాకూడదు అని అన్నారు. ఇంకా చెప్పాలంటే సినిమాల్లో సాధించడానికి వయసు ఆటంకమే కాదన్నారు. ప్రతిభ ముఖ్యమని, ప్రతి భావంతులైన కళాకారులు ఏ వయసులోనైనా సాధించగలరని అన్నారు.





## లెజెండరీ సింగర్ బయోపిక్‌లో?

ప్రస్తుతం రుక్మిణీ వసంత్‌కి మహర్దశ నడుస్తున్నది. పానిండియా బ్లాక్‌బస్టర్ 'కాంతార 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నది ఈ కన్నడ కస్తూరి. ప్రస్తుతం 'ఎన్టీఆర్‌నీల్' చిత్రంలో కథానాయికగా నటిస్తూ బిజీగా ఉన్నది. తాజా సమాచారం ప్రకారం ఈ అందాలభామకు మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఇన్‌సైడ్ టాక్. వివరాల్లోకెళ్తే.. మహాగాయని ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్ తెరకెక్కించేందుకు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి సన్నాహాలు చేసుకుంటున్న విషయం విదితమే. ఇందులో సుబ్బులక్ష్మి పాత్రను సాయిపల్లవి పోషిస్తున్నదని వార్తలు కూడా వచ్చాయి. అయితే.. తాజా సమాచారం ప్రకారం సాయిపల్లవి స్థానాన్ని రుక్మిణీవసంత్ రీప్లేస్ చేసిందట. సూపర్‌స్టార్‌డమ్ ఉన్న సాయిపల్లవి కంటే, ఎలాంటి ఇమేజ్ లేని రుక్మిణీ వసంత్ అయితే.. ఆ పాత్రకు సరైన న్యాయం జరుగుతుందని దర్శకుడు గౌతమ్ తిన్ననూరి భావించారట. అందుకే.. ఆ పాత్ర కోసం ఇటీవలే రుక్మిణీ వసంత్‌ని ఆయన కలిసినట్టు తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌పై అధికారికంగా క్లారిటీ ఇంకా రావాల్సివుంది.

## పుట్టినరోజుకి ముందు సమంత సంచలన పోస్ట్

తెలుగులో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన సమంతని ఇప్పుడెవరూ పెద్దగా పట్టించుకోవట్లేదు. అడపాదడపా మూవీస్ చేస్తున్నప్పటికీ.. వాటి కంటే విడాకులు, ఆరోగ్య సమస్యలు, రెండో పెళ్లి తదితర అంశాలతో ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఈమె లీడ్ రోల్ చేసిన 'మా ఇంటి బంగారం' మరో రెండు వారాల్లో రిలీజ్ కానుంది. అలానే మంగళవారం ఈమె పుట్టినరోజు కూడా. ఇంతలోనే చిన్నపాటి షాకిచ్చింది. తన దగ్గర ఇప్పుడేముంది? వేటిని వదులుకున్నానని ఓ పోస్ట్ రూపంలో బయటపెట్టింది. పని మీద ప్రేమ, నడిపించే శక్తి, మనసు చెప్పే విషయం, సంకల్పం, నమ్మిన నిజం, ఓ లక్ష??యం తనతో పాటు ఉన్నాయని చెప్పుకొచ్చిన సమంత.. ఎవరో వచ్చి ఎంపిక చేస్తారని ఎదురుచూడటం, నియంత్రించే ఆలోచన, నచ్చినట్లు ఉండాలనుకునే లక్షణం, పట్టుకుని వేలాడటం, హడావుడి పడటం లాంటి అంశాలని వదిలేశానని తెలిపింది. ఇందుకు సంబంధించి నాలుగు ఫొటోలని ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. చూస్తుంటే సమంత.. గత కొన్నేళ్లలో తన జీవితంలో జరిగిన సంఘటనలు, వాటి వల్ల తనలో వచ్చిన మార్పుల గురించి పరోక్షంగా ఈ పోస్టుతో చెప్పే ప్రయత్నం చేసినట్లు అనిపించింది. ఇక 'మా ఇంటి బంగారం' విషయానికొస్తే.. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన యాక్షన్ మూవీ ఇది. ఓ ఇంటికి కోడలిగా వచ్చిన హీరోయిన్(సమంత).. రౌడీలని ఎందుకు చితక్కొట్టాల్సి వచ్చిందనేది కాన్సెప్ట్.



## రజనీకాంత్‌కు విలన్‌గా..?

ఇన్ని రోజులు కెమెరా వెనకాల యాక్షన్, కట్ చెప్పిన దర్శకుడు శంకర్ ఇక తెరపై నటుడిగా కనిపించనున్నారనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. సిల్వర్ స్క్రీన్‌పై విలన్ రోల్‌లో నటించేందుకు ఆయన రెడీ అవుతున్నారట. రజనీకాంత్ హీరోగా సీబీ చక్రవర్తి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. కమల్‌హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మించనున్న ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ సినిమాలోని విలన్ రోల్‌లో శంకర్ నటించనున్నారనే వార్త ప్రచారంలోకి వచ్చింది. ప్రస్తుతం దర్శకుడిగా శంకర్ ఓ హిస్టారికల్ మూవీ తీయాలని స్క్రిప్ట్ రెడీ చేస్తున్నారట. ఇందుకు సమయం పడుతుందట. ఈలోపు విలన్‌గా ఈ అవకాశం రావడంతో చేయాలనుకుంటున్నారని టాక్. ఇదిలా ఉంటే... కొంతకాలం క్రితం వచ్చిన 'సీత, ప్రేమికుడు, కాదల్ వైరస్, శివాజీ' వంటి చిత్రాల్లో శంకర్ జస్ట్ అలా కనిపించారు. ఇప్పుడు రజనీకాంత్ సినిమాలో పూర్థి స్థాయి నటుడిగా కనిపిస్తారా? త్వరలోనే క్లారిటీ రావొచ్చు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.